# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 381 | పేజీలు: 4 | వెల: 4/- | సోమవారం ● 05, ఆగస్టు 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




రంగారెడ్డి జిల్లా బడంగ్ పేట మునిసిపాలిటీ పరిధిలోని కుర్మల్ గూడలోని బంగారు మైసమ్మ ఆలయంలో జరుగుతున్న బోనాల ఉత్సవాలకు హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు జరిపించి మొక్కులు చెల్లించుకున్న ఉప ముఖ్యమంత్రి.

# ఫోర్త్ సిటీ వెనుక కాంగ్రెస్ భూదందా

- వేల ఎకరాలను సేకరించి దోచుకునే కుట్ర
- ధరణిపై భూముల అన్యాక్రాంతంపై శ్వేత పత్రం విడుద చేయండి
- ధరణిపై వేసిన కమిటీ ఏం తేల్చింది?
- కేసీఆర్ కుటుంబ భూదోపిడీపై చర్యలేవి?
- కాంగ్రెస్‌కు హిందూ పండగలంటే అంత చులకనెందుకు?
- బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది
- బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుంది
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్....
- గుర్రంగూడలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బండి సంజయ్



హైదరాబాద్, ఆగస్టు 04(నమస్తే ఉదయం): కాంగ్రెస్ ప్రభుత్వం 'ఫోర్త్ సిటీ' పేరుతో చేసిన ప్రకటన వెనుక పెద్ద ఎత్తున భూదందా కొనసాగుతోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ నేతలు వేల ఎకరాలను ముందుగానే సేకరించి... రియల్ ఎస్టేట్ దందా చేస్తూ వేల కోట్ల ఆస్తులను పోగేసు కునేందుకు సిద్ధమయ్యారని అన్నారు.

ధరణి పేరుతో దాదాపు రూ.2 లక్షల కోట్ల స్కాం జరిగిందన్నరు. దేశంలోనే అతిపెద్ద స్కాం ధరణి అని పేర్కొన్న బండి సంజయ్ కాంగ్రెస్ నేతలు కూడా బీఆర్ఎస్ బాటలో నడుస్తూ వేల కోట్ల ఆస్తులను దోచుకునేందుకు సిద్ధమైం దన్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలోని గుర్రంగూడలో బోనాల ఉత్సవాలకు హాజరైన బండి సంజయ్ కుమార్ చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ లతో కలిసి మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ఏమన్నారంటే... తెలంగాణ అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములకు... మా ఆడబిడ్డలం దరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు...బోనాల పండుగ వెనుక పెద్ద చరిత్ర ఉంది. బోనం పండుగకు సైంటిఫిక్ రీజన్ కూడా ఉంది. కానీ ఇంత పెద్ద పండుగకు ప్రభుత్వం నిధులి వ్వదు. హిందువుల పండుగలకు పైసలివ్వరు. సెక్యులరిజం పేరుతో ఒక మతానికే కొమ్ముకాస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తోంది. రంజాన్‌కు రూ.33 కోట్లు, హిందువులను చంపిన తబ్లిగీ జమాతే సంస్థకు 2 కోట్ల 40 లక్షలు విడుదల చేసిన కాంగ్రెస్ అదేదో ఘన కార్యంగా చెప్పుకోవడం సిగ్గు చేటు. హిందువుల పండుగలంటే అంత చులకనా? బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ కూడా ఎంఐఎం పార్టీకి కొమ్ము కాస్తోంది. ఈ విషయంపై మాట్లాడితే నాపై మతతత్వ ముద్ర వేయాలని చూస్తున్నరు. ఇట్లనే వ్యవహరిస్తే బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పట్టడం ఖాయం. ఎంఐఎం పార్టీని నమ్ముకుంటే కాంగ్రెస్ నేతలు నట్టేట మునగడం ఖాయం. 15 నిమిషాలపాటు సమయమిస్తే హిందువులను నరికి చంపుతానన్న అక్బరుద్దీన్ ఒవైసీని తీసుకెళ్లి కొడంగల్ లో పోటీ చేయిస్తామని కాంగ్రెస్ నేతలు ప్రతిపాదించడం సిగ్గు చేటు. ఇక నైనా కాంగ్రెస్ పార్టీ వాస్తవాలు ఆలోచించాలి. నిరంతరం బీజేపీని విమర్శించడం మానుకోవాలి. కేంద్రంతో సమన్వయంతో వ్యవహ రించాలి. తెలంగాణ అభివృద్ధికి మేం పూర్తిగా సహకరిస్తాం. కలిసి కట్టుగా పనిచేసి నిధులు తీసుకొద్దాం. అంతే తప్ప ప్రధానమంత్రిని అదే పనిగా తిట్టడంవల్ల నష్టమే తప్ప లాభం లేదనే అంశాన్ని గుర్తుంచుకోవాలి.

మహేశ్వరంను ఫోర్త్ సిటీగా మారుస్తామనే సర్కార్ ప్రకటన వెనుక పెద్ద భూదందా నడుస్తోంది. కాంగ్రెస్ నేతలు వేల ఎకరా లను అగ్గువకు కొని ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నరు. బీఆర్ఎస్ మాదిరిగానే భూదందాతో వేల కోట్ల ఆస్తులను పోగేసుకునేందుకు ఫోర్త్ సిటీ అంశాన్ని తెరపైకి తెస్తు న్నారు. దీనివల్ల కాంగ్రెస్ నేతలకు తప్ప ప్రజలకు పెద్దగా ప్రయోజనం లేదు... పెద్ద ఎత్తున ఆస్తులు సంపాదించేందుకు భూ దందాను తెరపైకి తేవడమే కాకుండా మహేశ్వరం కాంగ్రెస్ స్థానిక కాంగ్రెస్ నాయకుడికే భూములను సేకరించే బాధ్యతను అప్ప గించారు.

రుణమాఫీ... ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు. లక్ష లోపు రుణం తీసుకున్న రైతుల సంఖ్య గత ప్రభుత్వ హయాంలోనే 36 లక్షల మంది ఉంటే... లక్షన్నర లోపు రుణమాఫీ లబ్దిదారుల సంఖ్య 18 లక్షలు దాటకపోవడం విడ్డూరం. అంటే నూటికి 70 మంది రైతులకు ఇప్పటి వరకు మిగతా..2లో

# నేడు సాగర్ గేట్లు ఓపెన్!

- 576 అడుగులు దాటిన జలాశయ నీటిమట్టం
- రెండు లక్షల క్యూసెక్కుల విడుదలకు ఏర్పాట్లు
- ఎగువ నుంచి 4.27 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- ఆల్మట్టికి 3.10 లక్షలు, శ్రీశైలానికి 4 లక్షలు..
- మేడిగడ్డకు 4.87 లక్షల క్యూసెక్కుల వరద



హైదరాబాద్,ఆగస్టు 04(నమస్తే ఉదయం): ఉరకలెత్తుతూ ప్రవహిస్తున్న కృష్ణమ్మ నాగార్జునసాగర్ జలాశయానికి వడివడిగా చేరుతోంది. వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతుండటంతో సాగర్ నిండు కుండలా మారింది. జలాశయంలో నిల్వలు గరిష్ఠ స్థాయికి చేరువ కావడంతో సోమవారం గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటలకు 6 గేట్లను ఎత్తి సుమారు 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయనున్నట్లు సీఈ నాగేశ్వరరావు తెలిపారు. శ్రీశైలానికి ఎగువ నుంచి 4,00,491 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండటంతో.. పూర్తి సామర్థ్యం 215.60 టీఎంసీలకు.. నిల్వ 203.89 టీఎంసీలకు చేరింది.

దీంతో 10 గేట్లను ఎత్తి కుడి, ఎడమ జల విద్యుత్తు కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ సాగర్‌కు 4,27,711 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590అడుగుల (312.50 టీఎంసీలు)కు ఆదివారం సాయంత్రానికి 576.10 అడుగులు (271.90టీఎంసీలు)గా నమోదైంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 5,700 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 4,613 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ద్వారా 26,040 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,200 క్యూసెక్కులు.. మొత్తం 37,873 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతోంది.

కృష్ణా బేసిన్‌లోని ప్రధాన ప్రాజెక్టు ఆల్మట్టికి 3,10,556 ఇన్‌ఫ్లో నమోదవుతుండగా, 2.50 లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. నారాయణ పూర్ జలాశయానికి 2.50 లక్షల ఇన్‌ఫ్లో వస్తుండగా 25 గేట్లను ఎత్తి 2,22,850 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. జూరాలకు 2.60 లక్షల ఇన్‌ఫ్లో వస్తుండగా 2,50,153 క్యూసెక్కులను శ్రీశైలానికి వదులుతున్నారు. తుంగభద్రకు కాస్త వరద తగ్గింది. ప్రస్తుతం 1,32,343 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. ఔట్‌ఫ్లో 1,30,855 క్యూసెక్కులుగా ఉంది. సుంకేసుల వద్ద ఇన్‌ఫ్లో 1,72,000 క్యూసెక్కులుండగా 1,69,556 క్యూసెక్కులు ఔట్‌ఫ్లో నమోదవుతోంది.

# ఉప్పల్ ఫ్లైఓవర్‌కు త్వరలో మోక్షం..?



హైదరాబాద్,ఆగస్టు 04(నమస్తే ఉదయం): ఉప్పల్ ఫ్లైఓవర్‌కు త్వరలో మోక్షం..? లభించనుంది. ఫ్లైఓవర్ పనులు దాదాపు 6 ఏళ్లుగా నత్తనడకన సాగుతున్న విషయం తెలిసిందే. అయితే, ఉప్పల్ ఫ్లైఓవర్‌పై తెలంగాణ సర్కార్ దృష్టి సారించింది. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌ను రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిశీలిస్తున్నారు. ఉప్పల్ ఫ్లై ఓవర్ 6 ఏళ్లుగా పూర్తి కాక , గుంతల రోడ్లతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. హైదరాబాద్ ఉప్పల్ - నారపల్లి రూట్‌లో అనునిత్యం వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. ఫ్లై ఓవర్ పూర్తి కాక గుంతల రోడ్లు, ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల అవస్థలు వర్ణనాతీతం. ఎంతో ప్రతిష్టాత్మకంగా 2018లో ప్రారంభించిన ఉప్పల్ ఎలివేటెడ్? కారిడార్ పనులు నత్తనడక సాగుతున్నాయి. రూ. 670 కోట్లతో 6.2 కిలోమీటర్ల మేర హైదరాబాద్‌లో రెండో అతి పెద్ద ఫ్లైఓవర్ ఇది. ఉప్పల్ ఫ్లై ఓవర్‌కు శంకుస్థాపన చేసి 6 ఏళ్లు అవుతున్న పూర్తి కానీ ఫ్లైఓవర్ గా రికార్డుకెక్కింది. పిల్లర్లు దాటి ఒక్క అడుగు కూడా ఉప్పల్ , నారపల్లి ఫ్లై ఓవర్. ముందుకు పడలేదు. దీంతో ఉప్పల్ నుంచి వరంగల్ వెళ్లాలన్నా...ఘాట్ కేసర్ నుంచి ఉప్పల్ రింగ్ రోడ్డు వైపు రావాలన్న వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. పైన ఫ్లై ఓవర్ పూర్తి కాక , కింద రోడ్డు వేయక వాహనదారుల అవస్థలు వర్ణనాతీతం. ఉప్పల్ నుంచి బోడుప్పల్, ఫీర్జాది గూడ, నారపల్లి వరకు రోడ్డుకు ఇరు వైపులా గుంతల ఉన్నాయి. గుంతలకు తోడు దుమ్ముతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఫ్లై ఓవర్ తర్వాత కానీ ముందు రోడ్డు వేయాలని వాహనదారులు మిగతా..2లో

# పారిస్ ఒలింపిక్స్‌కు తెలంగాణ అధికార బృందం



హైదరాబాద్,ఆగస్టు 04 (నమస్తే ఉదయం): పారిస్‌లో జరుగుతున్న ఒలంపిక్స్ 2024 ను సందర్శిం చేందుకు తెలంగాణ అధికార బృందం ఈరోజు బయలు దేరింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి నేతృత్వమ్ లో ప్రభుత్వ సలహాదారులు(క్రీడలు) జితేందర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, వి సి & ఎండీ ఏ. సోనీ బాలాదేవి ఐఎఫ్ఎస్, ఎన్ .ప్రకాష్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి ఎస్ వేణు గోపాలచారి, ఎం రవీందర్ రెడ్డి ఈ బృందంలో ఉన్నారు.

మన క్రీడాకారులకు నైతిక మద్దతు అందించడంతోపాటు క్రీడా స్టేడియాల సందర్శన, ఒలంపిక్స్ పోటీలకు చేసిన ఏర్పాట్లు, భవిష్యత్తులో ఒలంపిక్స్ నిర్వహణకు ఉన్న అవకా శాల పరిశీలన, వివిధ దేశాలు క్రీడల్లో అభివృద్ధి సాధించడానికి అనుసరిస్తున్న విధానాలు, పతకాల పట్టికలో వివిధ దేశాలు ముందంజలో ఉండడానికి దోహదం చేస్తున్న కారణాలు పరి శీలించదానికి తెలంగాణలో అత్యుత్తమ క్రీడా విధానాన్ని ప్రక టించే ముందుకు ఈ క్షేత్రస్థాయి పర్యటన చేయాలని ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది.

ఈ పర్యటన ద్వారా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశిస్తున్న క్రీడల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఉపయోగ పడేటట్లు, మన రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి దోహదం చేసే ఆలో చనలకు దారితీస్తుందని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేన రెడ్డి అభిప్రాయపడ్డారు



## 20 ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్‌ల

# నిర్మాణం వెంటనే ప్రారంభించాలి

- అన్ని నిర్మాణాలు పూర్తయ్యే వరకు ప్రతి వారం సమీక్ష సమావేశం
- అంబేద్కర్ నాలెడ్జ్ కోచింగ్ సెంటర్ల నిర్మాణంలో వేగం పెంచాలి
- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,ఆగస్టు 04(నమస్తే ఉదయం): రాష్ట్రంలో ఇప్పటికే స్థలం అందుబాటులోకి వచ్చిన 20 ప్రాంతాల్లో వెంటనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ ల నిర్మాణం ప్రారంభించాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆయన విద్యాశాఖ, ఆర్ అండ్ బి, ప్రైవేటు నిర్మాణ సంస్థ తదితరులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ల, లేఅవుట్, నిర్మాణ డిజైన్లు, వసతులు, బడ్జెట్ దగ్గర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మొదటి దశలో ప్రారంభిస్తున్న 20 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం వచ్చే ఏడాది జూన్ కల్లా పూర్తి కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ అంశంపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు నిర్మాణ సంస్థకు పలు సూచనలు చేశారు. గతంలో చేసిన సూచనలు ఏ మేరకు అమలు చేశారో ఫ్రీ కాస్ట్ నిర్మాణ సంస్థ నిర్వాహకులను విచారించారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం కోసం ఇప్పటివరకు వచ్చిన స్థలాలకు సంబంధించిన వివరాలను విద్యాశాఖ అధికారులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు మొత్తం 37 ప్రాంతాల్లో 49 పాఠశాలల నిర్మాణానికి సంబంధించిన స్థలాల వివరాలు వచ్చినట్టు విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం వివరించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంలో వేగం పెంచడానికి ప్రతివారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ లో ఒకటి పూట వెలుతురు, కబడ్డీ వంటి క్రీడలకు అనువైన స్థలం, పార్కులు వంటి వాటి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ లకు త్రిబుల్ బెడ్ రూమ్, ఇతర సిబ్బందికి డబుల్ బెడ్ రూమ్, ఉన్నత విద్యాశాఖ అధికారులు పర్యటనకు వచ్చిన క్రమంలో బస చేసేందుకు సౌకర్యంగా నిర్మాణాలు ఉండాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో వేగం పెంచేందుకు కమిటీలోని సభ్యులకు అని విభజన చేయాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో స్పోర్ట్స్ పీరియడ్ తప్పకుండా నిర్వహించాలని, ఆగస్టు 15, రిపబ్లిక్ డే సందర్భాల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు, ఇతర ప్రోత్సాహ కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న అంబేద్కర్ నాలెడ్జ్ కోచింగ్ సెంటర్స్ నిర్మాణం పనులు త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు.

ఈ భవనాలకు అవసరమైన స్థలం, నిర్మాణ వ్యయం పైన సమీక్షించారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో నిర్మిస్తున్న నాలెడ్జ్ సెంటర్లను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్మించాలని ఫలితంగా స్థానిక కళాశాల విద్యార్థులు సైతం వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం చేశారు.

సమావేశంలో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరసింహారెడ్డి, మహాత్మ జ్యోతి బాపూలే సెక్రెటరీ సైదులు, ఎస్టి, ఎస్సీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ సెక్రటరీ సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# వయనాడ్‌లో 365కు పెరిగిన మరణాలు

## ఇంకా 206 మంది గల్లంతు



వయనాడ్, ఆగస్టు 4,(నమస్తే ఉదయం): వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడ్డ విషాదంలో మృతుల సంఖ్య 365కు చేరుకున్నట్లు అధికారులు ప్రకటించారు. మృతుల్లో 30 మంది చిన్నారులున్నారు. మరో 206 మంది గల్లంతయ్యారని, వారిని వెతికేందుకు సహాయక చర్యలు కొనసాగు తున్నాయని వివరించారు. ఆరో రోజు సహాయక చర్య ల్లోనూ మృతదేహాలు లభ్యమవుతున్నాయే తప్ప.. సజీవంగా ఎవరూ కనిపించడం లేదని పేర్కొన్నారు.

ఇప్పటి వరకు 148 మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. గాలింపు చర్యలను సోమవారంతో ముగిస్తామని ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటిం చారు. 93 పునరావాస కేంద్రాల్లో 10 వేల మంది ఆశ్రయం పొందుతున్నారన్నారు.

కాగా.. కేరళలో వరద, భారీ వర్షాలు ఇంకా బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆదివారం సూచిపారా ప్రాంతంలో వరదలో చిక్కుకుపోయిన ఐదుగురు వ్యక్తులను కాపాడినట్లు వాయుసేన తెలిపింది. వయనాడ్ విషాదం గురించి పోలీసులు, అగ్నిమాపక శాఖ, విపత్తు నిర్వహణ విభాగాలకు తొలుత సమాచారం అందించిన మహిళ నీతూ జోజో కూడా వరదలో కొట్టుకుపోయినట్లు అధికారులు తెలిపారు.

మరోవైపు, వయనాడ్ విషాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించడం సాధ్యం కాదని బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి వి.మురళీధరన్ అన్నారు. కేంద్ర మంత్రి సురేశ్ గోపీ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే.. కేంద్రం అవసరమైన సాయాన్ని అందజేస్తుందని వీరిద్దరూ చెప్పారు.



దేవరకద్ర సమీపంలోని అమ్మపల్లి వద్ద గల కురుమూర్తి వెంకటేశ్వర స్వామీ దేవాలయం



స్వామీ వారిని దర్శించుకుంటున్న బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా దామోదర్ రెడ్డి



మంత్రాలయం వద్ద తుంగభద్రా నదిలో గంగా పూజ చేస్తున్న బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం వనితా రెడ్డి

### శ్రావణ అమావాస్య సందర్భంగా కురుమూర్తి క్షేత్రంలో

# పోటెత్తిన భక్తులు

**మంత్రాలయం/దేవరకద్ర, ఆగస్టు4(ప్రభాత ఉదయం):** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర నియోజకవర్గం అమ్మాపూర్ గ్రామంలో గల చారిత్రాత్మక గురుమూర్తి వెంకటేశ్వర స్వామికి అమావాస్య సందర్భంగా భక్తులు పోటెత్తారు. ఆదివారం తెల్లవారుజాము నుండే భక్తులు బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు. పేదల వెంకటేశ్వర స్వామిగా కొలుచుకునే ఈ ప్రాంతప్రజలు ఇష్టదైవమైన కురుమూర్తి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి, ప్రభాత ఉదయం దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ మేకల దామోదర్ రెడ్డిలు స్వామీ వారిని దర్శించుకున్నారు. శ్రావణ మాస అమావాస్య సందర్భంగా తమ ఇష్ట దైవమైన మంత్రాలయ రాఘవేంద్ర స్వామిని ప్రభాత ఉదయం మేనేజింగ్ డైరెక్టర్ ఎం దామోదర్ రెడ్డి, బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శిని వనితారెడ్డిలు దర్శించుకున్నారు. వనితరెడ్డి తుంగభద్రా నదిలో గంగాపూజ నిర్వహించారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బుద్వేల్ భక్తులు

## ఓడి బియ్యంతో అన్నదానం

**రాజేంద్రనగర్, ఆగస్టు4(నమస్తే ఉదయం):** బుద్వేల్ బంగారు మైసమ్మ దేవా లయంలో ఆదివారం ఓడి బియ్యం వండి అన్నదానం చేశారు. జూలై 28న జరిగిన బోనాల సందర్భంగా అమ్మవారికి నైవేద్యంగా సమర్పించిన ఓడి బియ్యంతో వంటచేసి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బుద్వేల్ కు చెందిన రజక సంఘం నాయకులు వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం బుద్వేల్‌లో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని రజక సంఘం నాయకులు తెలిపారు.

## కవ్వగూడలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

### సంబరాలు చేసుకున్న చిన్ననాటి స్నేహితులు

**శంషాబాద్,ఆగస్టు 4(నమస్తే ఉదయం):** ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామంలో చిన్ననాటి స్నేహితులందరూ ఒకచోట గుమి గుడి ఒకరికొకరు శుభాకాంక్షలు



స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్వీట్లు తినిపిస్తున్న కవ్వగూడ కు చెందిన మిత్రులు

తెలుపుకొని సంబరాలు చేసుకున్నారు. గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ దేవరకొండ రమేష్ యాదవ్. నరసింహ నేత. చందు. తదితర మిత్ర బృందం ఒకచోట సమావేశమై చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆనాటి హృదయాల ఆనందగీతం ఆలపిస్తూ సరదాగా గడిపారు. చాలా రోజుల తర్వాత ఒకచోట సమావేశమైన మిత్రులు మధురానుభూతులను మనసు విప్పి మాట్లాడుకున్నారు.

## ఫోర్త్ సిటీ వెనుక కాంగ్రెస్ భూదందా

(మొదటి పేజీ తరువాయి)

రుణమాఫీ కాలే... ఒకవైపు బ్యాంకుల్లో వడ్డీలు పెరిగి, బయట చేసిన అప్పులు తీరక, పెట్టుబడికి పైసల్లేక రైతులు అల్లాడుతుంటే ఈ ప్రభుత్వం మాత్రం గొప్పలు చెబుతోంది.

రుణమాఫీతోపాటు 6 గ్యారంటీలను అమలు చేయకుండా దాటవేసేందుకు కాంగ్రెస్ నేతలకు ఏదో ఒక కొత్త అంశాన్ని తెరపైకి తీసుకురావడం, ప్రజల ద్రుష్టిని మళ్లించడం అలవాటైపోయింది. రాబోయే స్థానిక సంస్థల్లో గెలిచేందుకు రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలాడుతోందే తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదు. రుణమాఫీ సహా 6 గ్యారంటీల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులుసహా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని బీజేపీ పోరుబాటకు సిద్ధమవుతోంది. ఈ మేరకు కార్యచరణ రడీ అవుతోంది.

ధరణి పేరును భూమాతగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. భూమాతను భూమేతకు ఉపయోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో దేశంలోనే అతిపెద్ద స్కాం జరిగింది. తెలంగాణ ఏర్పడిన 2014 నాటికి రాష్ట్రంలో 24 లక్షల అసైన్డు భూములుంటే నేడు ఆ భూములు ఐదు లక్షలకు ఎలా తగ్గాయి. అసైన్డు భూములను, శిఖం భూములను, దేవాదయ, అటవీ, భూదాన భూములతోపాటు పేదల భూములను కూడా ధరణి పేరుతో బీఆర్ఎస్ లీడర్లు దండుకున్నరు. రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వివరాలేవి? వాటిని ఎందుకని రేవంత్ సర్కారు బయట పెట్టడం లేదు?

ఆ భూముల విలువ రెండు లక్షల కోట్ల రూపాయల వరకు ఉంటుంద. కేసిఆర్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ధరణిని అడ్డుపెట్టుకుని దోచుకున్నారని ఎన్నికలకు ముందు చెప్పిన కాంగ్రెస్ నేతలు ఈ విషయంపై ఎందుకు విచారణ జరిపించడం లేదు? అధికారంలోకి రాగానే ధరణిపై ఐదుగురు సభ్యులతో వేసిన కమిటీ నివేదిక ఏది? ధరణి పేరుతో దోపిడీ చేసిన దోషులెవరో ఎందుకు తేల్చడం లేదు? ధరణిపై వేసిన కమిటీ బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ నేతలు ఏ విధంగా దోచుకోవాలా? అనే అంశంపై రహస్య నివేదిక ఇచ్చినట్లుంది. అందుకే ఫోర్త్ సిటీ, భూమాత పేరుతో భూములను దోచుకునేందుకు కాంగ్రెస్ నేతలు ప్లాన్ చేస్తున్నారు. కాంగ్రెస్ నేతల తీరు చూస్తుంటే భవిష్యత్తులో గజం భూమి కూడా మిగిలే పరిస్థితి కన్పించడం లేదు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ధరణి భూముల అన్యాక్రాంతంపై శ్వేత పత్రం విడుదల చేయాలి.

గ్రేటర్ హైదరాబాద్ శివారులోని 33 గ్రామపంచాయతీలు, 20 పురపాలక సంఘాలు, 8 కార్పొరేషన్లు, 61 పారిశ్రామిక వాడలు, కంటోన్మెంట్ బోర్డు.. వీటన్నింటినీ గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలనే ప్రతిపాదన అర్థం లేనిది. ప్రజలపై పన్నుల భారం మోపేందుకే విలీన కుట్ర చేస్తున్నారు.

15 ఏళ్ల కిందట హైదరాబాద్ శివారులోని విలీనమైన ప్రాంతాలు ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదు. వాటిని అభివృద్ధి చేయకుండా, కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇతర మున్సి పాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీలను విలీనం చేస్తామనడం అర్థం లేనిది. దీనిపై బీజేపీ నాయకత్వం చర్చించి తగిన కార్యాచరణను ప్రకటిస్తుంది.

## ఉప్పల్ ఫ్లైఓవర్‌కు త్వరలో మోక్షం..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని వేడు కుంటున్నారు .అనునిత్యం భారీగా ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రూ. 30 కోట్లతో రోడ్డు మరమ్మతును తెలంగాణ సర్కార్ చేయనున్నది. ఇటీవల పాత కాంట్రాక్ట్ ను కేంద్రప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. కొత్తగా టెండర్‌కు కేంద్రం ఆహ్వానిచింది. ఇప్పటికైనా ఉప్పల్ నారపల్లి ఫ్లైఓవర్‌కు మోక్షం వస్తుందనినగరవాసులు భావిస్తున్నారు.



### మార్కండేయనగర్ గణేష్ ఉత్సవ కమిటీ

## అధ్యక్షుడిగా రావుల నవీన్

**రాజేంద్రనగర్,ఆగష్టు 04 (నమస్తే ఉదయం):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మార్కండేయనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మార్కండేయనగర్ నవోదయ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల కమిటీ అధ్యక్షులుగా రావుల నవీన్, ఉపధ్యక్షులుగా మల్లేష్,ప్రధాన కార్యదర్శిగా మధు గౌడ్,సహాయ కార్యదర్శిగా సురేష్,కోశాధికారిగా భాస్కర్,కార్యవర్గ సభ్యులుగా చింటూరెడ్డి,రాజు, శశిరాజ్,వెంకటేష్,విజయ్ యాదవ్, సాయి యాదవ్, శివ,బాలాజీ,కాల రాజు,శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ, వీరాంజనేయ స్వామి దేవాలయం అసోసియేషన్ కమిటీ సమన్వయంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తామని నూతన కమిటీ అధ్యక్షుడు రావుల నవీన్ కుమార్ తెలిపారు.

అనంతరం నూతన కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన నవీన్ కుమార్‌ను నవోదయ యువ జన సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.



## ఎనిమిదవ వార్డు లబ్ధిదారులకు సీఎం.సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన తోకల మురళీకృష్ణ యాదవ్

**శంషాబాద్ ఆగస్టు 4(నమస్తే ఉదయం):** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వం ఆర్థికంగా చేయూత ఇస్తుందని శంషాబాద్ పురపాలక సంఘం యువ నాయకులు తోకల మురళీకృష్ణ అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కింద మంచూరియా అయినా చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, 8వ వార్డు కౌన్సిలర్ తోకల విజయలక్ష్మి సమక్షంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న,పి మౌనిక యాదవ్ 21000. సెవెళ్ల జగన్నాథంకు 26500 రూపాయిలు,ఎహ్. కృష్ణ, 36500,రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు తోకల మురళీకృష్ణ, మాట్లాడుతూ... లబ్ధిదారులు ప్రభుత్వపరంగా వచ్చే ప్రతి రూపాయిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు కౌన్సిలర్ విజయలక్ష్మి కి యువ నాయకులు తోకల. మురళి కృష్ణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## రాంబాగ్ దుర్గామాత ఆలయంలో ఘనంగా ఆషాడ మాస చివరి అమావాస్య పూజలు

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 4(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రాంబాబు దుర్గామాత ఆలయంలో ఆషాఢమాసము చివరి రోజు పురస్కరించుకొని ఘనంగా పూజలు చేశారు. ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకురాలు, సంఘ సేవకురాలు కొమిరెడ్డి ఉమామహేశ్వర్ రెడ్డి రాంభాగ్ దుర్గామత మందిరములో అమ్మవారు శాకాంబరి అవతారములో భక్తులకు దర్శనమిచ్చి విశిష్టపూజలు, బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజల సుభిక్షంగా ఉండాలని ఉమామహేశ్వర్ రెడ్డి కోరుకున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో పవన్ పూజారి, అంజమ్మ, పుష్ప, నాగమణి, జయమ్మ, కవిత, శివాని, శమంత, శోభ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.







## ఆలయాల్లో అమావాస్య పూజలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4(నమస్తే ఉదయం):** ఆదివారం అమావాస్యను పురస్కరించుకొని ధరూర్ మండలం పెద్ద చింతరేవులలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, మల్దకల్ శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం, పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామీ, బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలతో పాటు ప్రముఖ ఆలయాలు భక్తులతో కిటకిటలాడింది. అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. పెద్ద చింతరేవుల శ్రీఅంజనేయస్వామి, పాగుంటా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాలకు కర్ణాటక ఆంధ్ర తెలంగాణ భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

పెద్ద చింతరేవుల ఆలయంలో భక్తుల సందడి



# ఘనంగా స్నేహితుల దినోత్సవం..

**రాజేంద్రనగర్,ఆగస్టు 04(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవులపల్లి డివిజన్ ప్రాంతానికి చెందిన స్నేహితులు ఆదివారం హిమాయత్ సాగర్ చౌడమ్మ దేవాలయం ఆవరణలో ఘనంగా స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. ఒకరినొకరు కౌగిలించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.వారి ఆనందానికి అవధులు లేవు, సంతోషంగా సాయంత్రం వరకు సంబరాలు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా స్నేహితుల బృందం మాట్లాడుతూ...

అన్ని బంధాల కంటే స్నేహబంధం ఎంతో విలువైన దన్నారు. మంచి స్నేహితుడు ప్రతివ్యక్తికి ఒక్కరు ఉన్నా ఎంతో భరోసాగా ఉంటుందన్నారు. తమ కష్టసుఖాలను పంచుకొనే స్నేహితుడు ఉన్నప్పుడు మనలో ఆత్మస్థైర్యం పెరుగు తుందన్నారు. స్నేహితుడు ఇచ్చిన ధైర్యంతో ఉన్నత శిఖరాలకు ఎదిగిన వారు ఎందరో ఉన్నారన్నారు.స్నేహంలో చిన్న చిన్న మనస్పర్థలు వచ్చినా సర్దుకుపోవాలన్నారు.నేడు స్నేహితులు అందరూ కలిసి స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం గొప్ప విషయమన్నారు.

ఈ స్నేహితుల దినోత్సవ వేడుకల్లో శీలం తిరుపతిరెడ్డి, ఔరది రమేష్, సూర్ రెడ్డి సాయి రెడ్డి,సూర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి, మాడపాటి కిషోర్ కుమార్,పట్లోళ్ల శ్రీధర్ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం ఖాన్,ఎనుముల ధనుంజయ రెడ్డి, సూర్ రెడ్డి సాయి కృష్ణారెడ్డి, మెక్కొండ ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



స్నేహితుల దినోత్సవ వేడుకల్లో బిజెపి నేత శీలం తిరుపతిరెడ్డి, సూర్య రేఖ దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ప్రేమ్ రాజ్, ప్రముఖ వ్యాపారవేత్త రమేష్ తదితరులు





స్నేహితుల దినోత్సవ వేడుకల్లోశివరాంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో చదివిన 1993 ఎస్ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు, వేడుకల్లో 1993 బ్యాచ్ విద్యార్థులు

## పదిలమైన పాత జ్ఞాపకాలు..

# మురిపించిన ముప్పై ఏళ్ల ముచ్చట్లు

### సంబరంగా గడిపిన 1993 శివారంపల్లి ఉన్నత పాఠశాల స్నేహితులు

**రాజేంద్రనగర్,ఆగస్టు 04(నమస్తే ఉదయం):** ముప్పై ఏళ్ల కిందటి ముచ్చట్లు ఒక్కొక్కటిగా చెప్పు కుంటుమురిసిపోయారు...పాఠశాలలో జరిగిన పాత జ్ఞాపకాలు తరచి తరచి నెమరేసుకున్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదివిన 1993 బ్యాచ్ కు చెందిన స్నేహితులంతా ఒక్కచోట కలిసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం కేక్ కట్ చేసి,ఫ్రెండ్స్ బ్యాండ్లు ధరించి సంబరంగా గడి పారు. పాత,కొత్త సినీమా పాటలపై హుషారెత్తిన నృత్యాలతో అదరగొట్టారు. స్నేహితులంతా కలిసి భవిష్యత్తు కార్యచరణపై సమాలోచనలు చేశారు.


ఈ కార్యక్రమంలో శీలం వెంకటేరెడ్డి.సంకూరి జయ ప్రకాష్, మహ్మద్ అసిఫ్,యూసుఫ్,చందు, సాయిబాబా, కిరణ్, వరలక్ష్మి,రజిత,భాగ్యలక్ష్మీ, మంజుల,సరిత,డాక్టర్ ఆడికే కృష్ణ,భాస్కర చారి, చందు,కొమరయ్య,ధన్ రాజ్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



స్నేహితురాలుకు రాఖీ కడుతున్న 1993 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు



తెలంగాణ ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి, యువనేత కార్తీక్ రెడ్డి



మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి సబితా రెడ్డి, యువనేత కార్తీక్ రెడ్డి, రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్

# కేసీఆర్‌తో పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి భేటీ

**రాజేంద్రనగర్,ఆగస్టు 04(నమస్తే ఉదయం):** మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి,ఆమె తనయుడు కార్తీక్ రెడ్డి కలిసి తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ చీఫ్,మాజీ సీఎం కేసీఆర్‌తో ఆదివారం భేటి అయ్యారు.

ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ మహిళా నేతలను సీఎం రేవంత్‌రెడ్డి అవమానించారని,అందుకు క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.దీంతో అసెంబ్లీ అట్టుడికిపోయింది.

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,సీఎంతో సహా కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది.ఈ వ్యవహారంపై కేసీఆర్ వివరాలు అడిగి తెలుసుకున్నట్లు బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో టాక్ నడుస్తోంది.సబితా ఇంద్రారెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డితో కూడా మాట్లాడి భవిష్యత్ కార్యాచరణపై గులాబీ బాస్ మాట్లాడినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ బి ఆర్ ఎస్ నాయకులు నోముల రాము యాదవ్ పాల్గొన్నారు





కావడి యాత్ర ఊరేగింపులో భక్తులు, చార్మినార్ వద్ద కావడి యాత్రతో భక్తులు

# పాతబస్తీలో ఘనంగా కావడి శోభయాత్ర

## కావడి యాత్ర ఊరేగింపులో భక్తులు

**చార్మినార్, ఆగస్ట్ 4(నమస్తే ఉదయం):** హైదరాబాద్ పాతబస్తీలో ఆదివారం భాగ్యనగర్ కావడి సేవా సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఇరవై ఏడవ భాగ్య కావడి శోభా యాత్ర జరిగింది.చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం నుంచి ప్రారంభమైన శోభ యాత్ర కూకట్ పల్లిలోని శ్రీ ద్వాదశి జ్యోతిర్లింగం మందిరం వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో కావడి సంఘం ప్రతినిధులు మంగేరం అగర్వాల్.నరేంద్ర అగర్వాల్.పంకజ్ వర్మ తో పాటు పలువురు పాల్గొన్నారు.





## బీజేఎంసీలో కురుమల

# అభివృద్ధికి చొరవ

### - సంఘం అధ్యక్షుడు తాండ్ర రమేష్‌కుమార్

**గండిపేట్,ఆగస్టు 04 (నమస్తే ఉదయం):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కురుమ సంఘం ఆధ్వర్యంలో అందరినీ ఏకం చేయడం జరుగుతుందని అధ్యక్షుడు తాండ్ర రమేష్ కుమార్ అన్నారు.ఆదివారం బండ్లగూడ సంధ్యా నగర్ కాలనీలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సంఘం అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తాండ్ర రమేష్ కుమార్ మాట్లాడుతూ...కార్పొరేషన్ లో సంఘం మరింత బలోపేతం కోసం తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ మేరకు అందరి సూచనలను సలహాలను అందించాలని కోరారు. సంఘం అభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ప్రణాళికను త్వరలో సిద్ధం చేయనున్నట్టు వెల్లడించారు.ప్రస్తుతం బండ్లగూడ జాగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా బస్తీలు కాలనీలు అపార్ట్మెంట్లో శరవేగంగా నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు.వివిధ ప్రాంతాలనుండి ఇక్కడ నివాసలు కొనుగోలు చేసి ఉంటున్న వారి పూర్తి వివరాలను సేకరించి సంఘం సభ్యులుగా చేర్చాలని సూచించారు.ప్రతి సంఘం సభ్యుడు వారానికి ఒక రోజైనా సంఘం అభివృద్ధి కోసం కేటాయించాలన్నారు.

ఈ సమావేశంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ లు కె.నరేష్,మల్లేష్,పి. రమేష్,జనరల్ సెక్రటరీ లు కె.లక్ష్మణ్, ఎస్.విట్టలయ్య,కె.సత్యానారాయణ,కె. సత్యనారాయణ (ఆర్టీసీ),బిజెఎంసి కురుమ సంఘం కార్యదర్శి బీ.బాబురావు, కార్యవర్గ సభ్యులు ఎం. జగదీష్, డి.బాలకృష్ణ, కె.అనిల్, కె.సతీష్, ఏ.సాయికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా నుంచి కంటైనర్‌లో

# గంజాయి స్మగ్లింగ్

### రూ.2.80 కోట్లు విలువచేసే 800 కిలోలు సీజ్..

**శంషాబాద్,ఆగస్టు 04(నమస్తే ఉదయం):** నగర శివారు శంషాబాద్ పెద్ద గోల్కొండ వద్ద అవుటర్ రింగ్ రోడ్డుపై పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు.పెద్ద అంబర్‌పేట్ వైపు నుంచి గచ్చిబౌలి వైపు వెళ్తున్న ఓ కంటైనర్‌లో సుమారు 800 కిలోల గంజాయిని బాలానగర్ ఎస్‌వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

దీన్ని ఒడిశా నుంచి తరలిస్తున్నట్లుగా గుర్తించారు. పోలీసులు కంటైనర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనలో మొత్తం ఐదుగురిని అరెస్టు చేసినట్లు సైబరాబాద్ ఎస్‌వోటీ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.వారిని కస్టడీకి తీసుకుని విచారిస్తామని..మరింత మంది నిందితులు పట్టుబడే అవకాశముందని చెప్పారు.కంటైనర్‌లో గంజాయి తరలించిన ఘటన ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.2.80 కోట్లు ఉంటుందని చెప్పారు.ఒడిశా నుంచి మహారాష్ట్రకు ఈ గంజాయి తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.ఏపీలోని అరకుకు చెందిన రాము అనే వ్యక్తిని సరఫరాలో కీలక నిందితుడిగా గుర్తించినట్లు చెప్పారు.ఒడిశాలోని బలిమెలకు చెందిన సోమనాథ్ అనే వ్యక్తి కమీషన్ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నాడని పేర్కొన్నారు.గంజాయి రవాణా చేసినందుకు సోమనాథ్ ప్రతి ట్రాన్స్‌పోర్ట్‌కు రూ.3 లక్షలు తీసుకున్నాడని వివరించారు.మహారాష్ట్రకు చెందిన రిసీవర్ మారుతి పటేల్ పరారీలో ఉన్నాడని.. అతడిని త్వరలో అదుపులోకి తీసుకుంటామన్నారు. మహారాష్ట్రలో మారుతి గంజాయిని రిసీవ్ చేసుకున్న తర్వాత ఆ రాష్ట్రంతో పాటు కర్ణాటకలో వియోగదారులకు సరఫరా చేసేవాడని పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు రాముతో పాటు సురేష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు డీసీపీ చెప్పారు.





నదీ అగ్రహారం పుష్కర ఘాట్ వద్ద మంగళహారతులు నిర్వహిస్తున్న అర్చకులు



గద్వాల మండలం రేకులపల్లి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణమ్మ

# నదీ తీరాన సందర్శకుల సందడి



గద్వాల మండలం రేకుల పల్లి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4(నమస్తే ఉదయం):** ఆదివారం సెలవు రోజు కావడంతో కృష్ణ నదీ తీరాన వెంబడి కృష్ణమ్మ అందాలను తిలకించేందుకు సందర్శకులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు కృష్ణానది పరిధిలో ఉన్న ప్రాజెక్టులు పొంగిపొర్లుతున్నాయి. ఆల్మట్టి డ్యామ్, నారాయణపూర్ డ్యాం ప్రాజెక్టుల నుంచి గేట్లు తెరిచి జూరాల ప్రాజెక్టు కు నీరు వదులు తున్నారు. ప్రాజెక్టు నిండటంతో అధికారులు 34 గేట్లు తెరిచి శ్రీశైలం ప్రాజెక్టుకు నీళ్లు వదులుతున్నారు. అయితే ఆదివారం సెలవు కావడంతో సందర్శకులు భారీగా వచ్చారు. దిగువకు ఉరకలెత్తుతున్న కృష్ణమ్మ పరవళ్లను చూసి పరవశించిపోయారు. దీంతో సందర్శకులతో జూరాల ప్రాజెక్టు వద్ద, గద్వాల జిల్లాలో ప్రవహించు కృష్ణానదీ తీరాన సందర్శ కుల సందడి కనిపించింది. జూరాల, రేకులపల్లి, నదీ అగ్రహారం, బీచుపల్లి మీదుగా ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణమ్మ అందాలను సందర్శకులు తమ సెల్‌ఫోన్‌లో బందించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రాజెక్టు వద్ద సందడి చేశారు. చిన్నారులు, యువకులు ఫొటోలు తీసుకుంటూ బిజీగా గడిపారు. సందర్శకులు నదీస్నానం చేస్తూ సేద తీరారు. అనంతరం పర్యాటకులు నదీ తీరం వెంబడిగల ప్రముఖ ఆలయాలను దర్శించుకున్నారు.

### కృష్ణమ్మకు మంగళహారతులు

గద్వాల మున్సిపాలిటి పరిధిలోని నదీ అగ్రహారం పుష్కర ఘాట్ వద్ద అర్చకులు కృష్ణమ్మకు విశేష పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. ఆదివారం సాయంత్రం అమవాస్య గడియలు రావడంతో సంప్రదాయం ప్రకారం పుణ్యనదీ హారతి, జ్వాలా తోరణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి కృష్ణమ్మ పూజలో పాల్గొన్నారు.



ఏ ఐ ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ ప్రతినిధులు

# రాజేంద్రనగర్‌లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం

**రాజేంద్రనగర్, ఆగస్టు4(నమస్తే ఉదయం):** రాజేంద్ర నగర్ లోని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయం (ఏ ఆర్ దేవరాజ్ భవన్) లో ఏఐఎస్ఎఫ్ నాయకుడు పి.శివ అధ్యక్షతన ఆదివారం రంగారెడ్డి జిల్లా ఏ ఐ ఎస్ ఎఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాలలో సంఘం బలోపేతం కి కృషి చేయాలని తీర్మానం చేశారు. ఏ ప్రభుత్వాలు అయినా విద్యా రంగం గురించి ఆలోచించటం లేదని అన్నారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతాం అన్నారు.

### నూతన కౌన్సిల్ ఏర్పాటు:

రంగారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులుగా పవన్, కార్యదర్శిగా వంశీ, ఉపాధ్యక్షులు గా అరుణ్, పి.వినోద్, బి.వినోద్, సహాయ కార్యదర్శులుగా శివ, భవానీ, శ్రీకాంత్, తేజ, కార్యవర్గ సభ్యులుగా ఆకాష్, సాయి, ఉపేందర్, నితేష్, కౌన్సిల్ సభ్యులుగా విజయ్, మణికంఠ, బన్నీ, రాహుల్ ,శివమణి, వంశీ, మేఘన, శివ, మొత్తం 21 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వారందరూ జిల్లాలో అన్ని మండ లాలకు సంఘ బలోపేతంకి కృషి చేస్తారని, విద్యార్థి ఉద్యమాలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్టు ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యాన్ని అందించడం కోసమే సీఎం రిలీఫ్ ఫండ్ పథకం

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్, ఆగస్టు 4(నమస్తే ఉదయం):** ఆపదలో ఉన్న ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రవేశపెట్టి అందరికీ అండగా నిలుస్తున్నదని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.



శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వివిధ వార్డులకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఆదివారం ,12,50,000 , రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందరికీ అండగా నిలుస్తున్నదని తెలిపారు. అర్హులైన వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకాష్ గౌడ్ సూచించారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి , వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ , కౌన్సిలర్లు చెన్నం అశోక్ , వై కుమార్ , జాంగిర్ ఖాన్. తోకల మురళి యాదవ్ , పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్. కొనమోల శ్రీనివాస్, సురేష్ గౌడ్, జ్ఞానేశ్వర్ యాదవ్, అజార్, చందు, బంటి , విజయ్ గౌడ్ , మనోహర్ గౌడ్. మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యాచిస్తే కాదు పోరాడితేనే రెండు పడక గదుల ఇళ్ళు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4(నమస్తే ఉదయం):** యాచిస్తే రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేయరని తిరగబడి పోరాడితేనే రెండు పడక గదుల ఇళ్లను సాధించుకోగలమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేర్ నరసింహ అన్నారు. ఆదివారం గద్వాల పట్టణంలోని పలు వార్డులలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సర్వే నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని రోజులు జిల్లా అధికారులు స్థానిక ప్రజాప్రతినిదులపై నమ్మకం ఉంచి లబ్ధిదారులు సహనంతో వేచి చూశారని అధికారులు ప్రజాప్రతినిదుల కార్యాల యాలు ఇళ్ల చుట్టూ ప్రదక్షణలు చేసిన వారికి కనికరం రాలేదన్నారు.

కార్యాలయాలు ఇళ్ల చుట్టూ తిరగకుండా తిరగబడి పోరాడి పేదలు తమ డబల్ బెడ్ రూమ్ ఇళ్లను సాధించుకోవాలని పిలుపునిచ్చారు,కుటుంబ సభ్యుల సంఖ్య పెరిగే కొద్ది స్థలాల కొనలేక ఇండ్లను నిర్మించుకోలేక పేదలు ఎన్ని ఇబ్బందులకు గురి అవుతారో స్థానిక ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగం లబ్ధిదారుల వైపు నుంచి కూడా మానవతా దృక్పథంతో ఆలోచించాలని అన్నారు. లబ్ధిదారులు అనుభవిస్తున్న బాధలను చూసి కూడా అధికారులు స్థానిక ప్రజాప్రతినిదుల మనసు కరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు లబ్ధిదారులు తమ ప్రతిఘటన పోరాటాల ద్వారానే ఇల్లు సాధించుకోగలుగుతారని అన్నారు.



రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేయకపోడానికి గల కారణాలు ఏంటో లబ్ధిదారులకు బహిరంగంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. 1300 కుటుంబాలు 5200 మంది వ్యక్తుల జీవితాలను పణంగా పెట్టి పాలకులు అధికార యంత్రాంగం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య బాధ్యతరాహిత్యానికి లబ్ధిదారులు ఐక్యంగా ఉండి రెండు పడక గదులు సాధించుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేసేంతవరకు వారి ముందుండి చివరి వరకు సిపిఎం పార్టీ ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ ఎల్లప్ప,రాజు ,తదితరులు పాల్గొన్నారు.



స్నేహితులు



స్నేహితులు



# స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం

## సమైక్యతకు మారుపేరుగా రాజేంద్రనగర్ పాత్రికేయ మిత్రులు

**రాజేంద్రనగర్, ఆగస్టు4(నమస్తే ఉదయం):** స్నేహితుల దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని జర్నలిస్టు మిత్రుల ఐక్యత గురించి చెప్పుకోవచ్చు. రాజేంద్రనగర్‌లో జర్నలిస్టులందరు స్నేహమేరా జీవితం ....స్నేహమేరా శాశ్వతం ..అన్నట్లు కలిసి మెలిసి ఉంటారు. స్నేహితులందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు. రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ రాత్రికేయ మిత్రులకు ఒక ప్రత్యేకత ఉంది.





క్రికెట్ ఆడి సమైక్యతకు నిదర్శనంగా నిలిచిన రాజేంద్రనగర్ జర్నలిస్ట్ మిత్రులు

జర్నలిస్టు మిత్రులు


**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733